## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:268 | బుధవారం ఏప్రిల్ 30 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మిస్ వరల్డ్

## పోటీలకు పటిష్ట ఏర్పాట్లు






హైదరాబాద్,ఏప్రిల్29(ఆర్‌ఎన్‌ఎ): మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. పేజి 2లో

- లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు
- చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

## భానుడి భగభగ..

### జగిత్యాలలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు




మిగతా 2లో

## భారాస నేతల నిర్లక్ష్యమే 'కాళేశ్వరం'ని దెబ్బతీసింది: ఉత్తమ్



మిగతా 2లో

## కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు ఉదయ్ ప్రయాణం స్ఫూర్తిదాయకం

- ఈ సందర్భంగా 'ఎక్స్' ద్వారా అభినందనలు తెలిపారు.
- ధైర్యం, కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు.
- కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం వ్యక్తం.
- ఉదయ్‌కృష్ణారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివి, కానిస్టేబుల్‌గా పనిచేసి, ఐపీఎస్ అధికారిగా ఎదిగిన అభినందనీయ ప్రయాణం.
- లోకేశ్ ఈ ప్రయాణాన్ని ధైర్యం, త్యాగం, అవిశ్రాంత సంకల్పానికి నిదర్శనమని అభివర్ణించారు.



అమరావతి: ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు , మంత్రి లోకేశ్ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారని లోకేశ్ కొనియాడారు. ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి.. ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.

## ఎన్నికల్లో కార్నీ విజయం..

### భారత్, కెనడా మధ్య విభేదాలు తొలగనున్నాయా!



- కెనడా నూతన ప్రధానిగా ఎన్నికైన మార్క్ కార్నీకి ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

2లో

## ఆ పాక్ జాతీయుల్లో శౌర్యచక్ర గ్రహీత తల్లి

- 60 మందిని పాక్ జాతీయులను తిప్పిపంపే చర్యలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం చేపట్టింది. ఈ జాబితాలో



2లో

## అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురు కాల్పులు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.



2లో

# సంపాదకీయం

## పాక్ పాచికల్ని పారనీయొద్దు!



పహల్గామ్‌లో 26 మంది నిండు ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న అభిప్రాయం రోజురోజుకూ దేశంలో బలపడుతుండగా పాకిస్తాన్ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడుతోంది. మొదటి నాలుగు రోజులూ ఉలకని, పలకని ఆ దేశం అటుతర్వాత 'తటస్థ దర్యాప్తు' రాగం అందుకుంది. ఆ మర్నాడే అణు బెదిరింపులకు దిగింది. మరోపక్క భద్రతా మండలిలో చడీచప్పుడూ లేకుండా లాబీయింగ్ సాగించి తన పాచిక పారేలా చూసుకుంది. ఇక్కడే మన లోపం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని 'తీవ్రంగా' ఖండిస్తు న్నట్టు తీర్మానం చెబుతున్నా అందులో దాడికి కారణమైన 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్‌ఎఫ్) సంస్థ పేరు ప్రస్తావనే లేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. చైనా ఎప్పటిలాగే పాకిస్తాన్ వాదనతో శ్రుతి కలిపింది. కానీ మన కు చాలా సన్నిహితుడనుకున్న డోనాల్డ్ ట్రంప్ ఏలుబడి అమెరికాలో మొదలైనా పాక్‌తో ఆ దేశం అంటకాగుతున్న వైనం దిగ్భ్రాంతికరం కాదా? ఈమధ్యకాలంలో బలూచిస్తాన్‌లో రైలును దారిమళ్లించి అనేకుల్ని హతమార్చిన ఉదంతంలో భద్రతామండలి అందుకు కారణమైన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) పేరు ప్రస్తావించింది. 2019లో పుల్వామాలో జరిగిన ఉగ్రదాడి ఉదంతంలో సైతం జైషే మొహమ్మద్ (జేఈఎం) ప్రమేయాన్ని మండలి తీర్మానం ఎత్తి చూపింది. కానీ ఇప్పుడేమైంది? ఇక్కడికొచ్చేసరికి ఈ నీళ్ల నములుడు దేనికి? అమెరికా రూపొందించిన తీర్మానంలో తొలుత ప్రస్తావనకొచ్చిన టీఆర్‌ఎఫ్ పేరు ఎందుకు ఎగిరిపోయింది? ఏ సంస్థనూ మాటమాత్రంగానైనా ఖండించటానికి ముందుకురాని తీర్మానం 'అంతర్జాతీయ శాంతికీ, భద్రతకూ విఘాతం కలిగించే ఉగ్ర ఘాతుకాలపై అన్నివిధాలుగా పోరాడతాం' అని బడాయి పోవటం చిత్రం కాదా! ఆ ఘనకార్యం మేమే చేశామని విర్రవీగిన సంస్థ పేరెత్తటానికి మండలికున్న అభ్యంతర మేమిటి? అఫ్గాన్‌లో సోవియెట్ సైన్యాన్ని ఎదుర్కొనటానికి అమెరికా ఆశీస్సులతో ఉగ్రవాద శిబిరాలు నడిపిన పాపిష్టి చరిత్ర తమకుందని ఈమధ్యే పాక్ రక్షణమంత్రి అంగీకరించాడు. తాజా పరిణామాల నేపథ్యంలో అలాంటి లాలూచీ ఇంకా కొన సాగుతున్నదనుకోవాలా? ప్రధాని నరేంద్ర మోదీ మొన్న బిహార్‌లో కావొచ్చు... తాజాగా 'మన్ కీ బాత్'లో కావొచ్చు, పహల్గామ్ ఉదంతంలో బాధితులకు సరైన న్యాయం దక్కేలా చేస్తామని స్పష్టం చేశారు. పాత్ర ధారుల్ని, సూత్రధారుల్ని తీవ్రాతితీవ్రంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మంచిదే. అయితే ఈ కృషి బహుముఖాలుగా వుండాలి. ఉగ్రవాదుల్ని పట్టి బంధించటానికి ప్రయత్నించటంతో పాటు అంతర్జా తీయంగా పాక్‌ను ఏకాకిని చేయటానికి కృషి చేయాలి. ఉగ్రసంస్థల్ని కిరాయి ముఠాలుగా వాడుకుంటున్న దాని నైజాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టాలి. పాకిస్తాన్ తెరవెనకుండి భద్రతామండలి తీర్మానంలో చేయించిన మార్పులు చిన్నవేమీ కాదు. ఉగ్ర సంస్థ టీఆర్‌ఎఫ్‌తో పాక్ సర్కారు ఎంతగా చెట్టపట్టాలు వేసుకున్నదో మండలిలో జరిగిన పరిణామాలే తేటతెల్లం చేస్తున్నాయి. తీర్మానంలో టీఆర్‌ఎఫ్ ప్రస్తావన లేకుండా చేసిన క్షణాల్లోనే ఆ ఉగ్ర సంస్థ తన పాత ప్రకటన 'అధికారికమైనది' కాదంటూ స్వరం మార్చటం గమనించదగ్గది. దాడి జరిగిన వెంటనే తామే అందుకు కారకులమని చెప్పిన ఆ సంస్థ మండలిలో పాక్ వాదనకు అనుగుణంగా ఆ ప్రకటన తమది కాదనటమే కాదు... నింద మోపటం కోసం భారత సైన్యం కావాలని చేసిన పనిగా ఆ ఉదంతాన్ని వక్రీకరించే ప్రయత్నం చేసింది. లష్కరే తోయిబా విషపుత్రిక అయిన టీఆర్‌ఎఫ్ 2020 నుంచీ జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు పాల్పడుతోంది. ఆ సంస్థను మన దేశం నిషేధించింది కూడా! ఏదో విధంగా మన దేశాన్ని ఇబ్బందులపాలు చేయటం కోసం ఏళ్ల తరబడి స్వయంగా నిర్మించిన ఉగ్రవాద సాలెగూటిలో తానే చిక్కుకుని పాకిస్తాన్ తరచు విలవిలలాడుతోంది. 2015లో పెషా వర్ కంటోన్మెంట్ ప్రాంతంలోని పాఠశాలపై ఉగ్రవాదులు ఒక్కుమ్మడిగా విరుచుకుపడి 140 మంది బాలబాలికల్ని కాల్చిచంపారు. ఆ మరుసటి ఏడాది క్వెట్టాలో పోలీసు శిక్షణ కేంద్రం ఆవరణలోకి ప్రవేశించి 60 మందిని హతమార్చారు. ఒక యూనివర్సిటీపై దాడికి దిగి ప్రొఫెసర్‌తోపాటు 20 మంది విద్యార్థుల ప్రాణాలు తీశారు. ఈ మాదిరి ఉదంతాలు ఎన్నెన్నో. అయినా పాకిస్తాన్ వైఖరిలో ఆవగింజంతైనా మార్పు లేదు. పశ్చాత్తాపం అసలే లేదు. పహల్గామ్ దాడిని ఖండించకుండా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవటం విచారకరమంటూ ప్రకటన చేసి చేతులు దులుపుకుంది. పాకిస్తాన్ తీరు మారదని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దబాయింపు చూస్తే తెలుస్తుంది. ఉగ్రదాడిపై ఆయనగారికి 'తటస్థ, పారదర్శక, విశ్వసనీయ' దర్యాప్తు కావాలట! అసలు తన ఎన్నికే సంశయాస్పదమైంది. పాక్ సైన్యం అండదండలతో అందలమెక్కిన చరిత్ర షెహబాజ్‌ది. 2016నాటి పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఇరు దేశాల సంయుక్త దర్యాప్తును నీరు గార్చిందెవరు? పాక్ ప్రతినిధులు మన దేశం వచ్చి దర్యాప్తులో పాల్గొని వెళ్లగా, మన ప్రతినిధి బృందాన్ని మాత్రం పాక్ గడ్డపైకి అనుమతించని వైనం, తాము సేకరించిన సాక్ష్యాలను భారత్‌తో పంచుకోని తీరు షెహబాజ్ మరిచారా? 2008 నాటి ముంబై పేలుళ్ల ఉదంతంలో ఇచ్చిన సాక్ష్యాధారాలకు ఏ గతి పట్టించారో గుర్తులేదా? అణ్వాయుధ దాడికి సిద్ధమంటూ బెదిరింపులకు దిగుతున్న పాక్ దుష్ట పన్నాగాలను ప్రపంచ దేశాలకు తెలియజెప్పాలి. అందుకు దౌత్యపరంగా మరింత కృషి చేయాలి. దాంతోపాటు అన్నివిధాలా సంసిద్ధతలు

## మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## భారాస నేతల నిర్లక్ష్యమే

### 'కాళేశ్వరం'ని దెబ్బతీసింది: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే.. ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందన్నారు.

"వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది.

తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు.

అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయింది" అని ఉత్తమ్ మండిపడ్డారు.

## భానుడి భగభగ..

### జగిత్యాలలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నంలో అత్యధికంగా 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో 44.3 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. వివిధ జిల్లాల్లో మంగళవారం నమోదైన ఉష్ణోగ్రతల వివరాలను పరిశీలిస్తే..

## తెలంగాణ టెన్త్ ఫలితాలు



తెలంగాణలో లక్షలాది మంది విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి బుధవారం (ఏప్రిల్ 30) మధ్యాహ్నం ఒంటి గంటకు రవీంద్ర భారతిలో విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పరీక్షల విభాగం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వరకు రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరగ్గా.. దాదాపు 5లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కావడం, మార్కుల మెమోలను ఎలా ఇవ్వాలన్న అంశంపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావడంతో అధికారులు ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను results.eenadu.net లో ఒక్క క్లిక్‌తోనే పొందొచ్చు.

ఇకపై మార్కుల మెమోలు ఇలా..

ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏఇచ్చేవారు. కానీ, ఇక నుంచి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్‌లు ఇవ్వనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, అంతర్గత పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరుస్తారు. చివరకు విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా అనే వివరాలను పేర్కొంటారు. ఇంకా బోధనేతర కార్యక్రమాల(కో కరిక్యులర్ యాక్టివిటీస్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీస్‌కు సంబంధించి గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## ఆ పాక్ జాతీయుల్లో శౌర్యచక్ర గ్రహీత తల్లి

మొదటిపేజీ తరువాయి

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వలసదారులు, జాతీయులు భారత్‌ను విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్ నుంచి 60 మంది పాకిస్థానీయులను స్వదేశానికి తిప్పిపంపేందుకు అధికార యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ఆ జాబితాలో శౌర్యచక్ర గ్రహీత తల్లికూడా ఉన్నారని అధికారులు తెలిపారు జమ్మూకశ్మీర్‌లో వివిధ ప్రాంతాల్లో ఉంటున్న 60 మంది పాక్ జాతీయులను ప్రభుత్వం గుర్తించింది. వారిని వాఘా సరిహద్దులో పాక్ అధికారులకు అప్పగించనున్నారు. జమ్మూ-కశ్మీర్‌లో 2010 పునరావాసం విధానం కింద కశ్మీర్ వచ్చిన మాజీ ఉగ్రవాదుల భార్యలు (వీరు పాకిస్థాన్‌కు చెందినవారు) ఉన్నారు. ఇక ఈ 60 మందిలో కానిస్టేబుల్ ముదాసిర్ అహ్మద్ షేక్ తల్లి షమీమా అక్తర్ కూడా ఉన్నారు. 2022లో ఉగ్రవాదులతో పోరాడుతూ అహ్మద్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన జమ్మూకశ్మీర్ పోలీసు విభాగం నిర్వహించే అండర్ కవర్ ఆపరేషన్‌లో సభ్యుడిగా ఉండేవారు.

అయితే ఆయన మరణానంతరం కేంద్ర ప్రభుత్వం శౌర్యచక్ర పురస్కారాన్ని ప్రకటించింది. దానిని 2023లో షమీమా, ఆమె భర్త కలిసి రాష్ట్రపతి నుంచి స్వీకరించారు. "షమీమాది పాక్ ఆక్రమిత కశ్మీర్. అది మన భూభాగం. ఆమె అక్కడి నుంచి 20 ఏళ్ల వయసులో ఇక్కడకు వచ్చింది. 45 ఏళ్లుగా ఇక్కడే నివసిస్తోంది. పాకిస్థానీలను మాత్రమే బహిష్కరించాలని మోదీ, అమిత్‌షాను కోరుతున్నాను" అని ముదాసిర్ అంకుల్ బంధువు మీడియా ఎదుట అభ్యర్థించారు. గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లెఫ్టినెంట్ గవర్నర్.. ముదాసిర్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు కూడా. 1990ల్లో మహమ్మద్ మక్సూద్‌ను షమీమా వివాహం చేసుకున్నారు. మక్సూద్ విశ్రాంత పోలీసు అధికారి. ముదాసిర్ జ్ఞాపకార్థం బారాముల్లాలోని ప్రధాన పట్టణ కూడలికి షహీద్ ముదాసిర్ చౌక్ అని పేరు కూడా పెట్టారు.

ఇదిలా ఉంటే.. జమ్మూ-కశ్మీర్‌లో 2010 పునరావాసం విధానం కింద కశ్మీర్ వచ్చిన మాజీ ఉగ్రవాదుల పాకిస్థానీ భార్యలు భారత్‌ను విడిచి వెళ్లడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము పాకిస్థాన్ వెళ్లడం కంటే తమను చంపేసి సంచుల్లో మృతదేహాలను పాకిస్థాన్‌కు పంపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురు కాల్పులు

మొదటిపేజీ తరువాయి

కొయ్యూరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. యు.చీడిపాలెం పంచాయతీ పరిధి కాకుల మామిడి, కంటారం సమీపంలో రెండు చోట్ల మావోయిస్టు కదలికలను గమనించిన బలగాలు కాల్పులు జరగపగా.. మావోయిస్టులు ఎదురుదాడికి దిగారు. అయితే, ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. మరోవైపు ఎదురుకాల్పుల్లో తప్పించుకున్న మావోయిస్టుల కోసం పోలీసులు విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. మరిన్ని బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుంటున్నాయి. ఆంధ్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్ట అడవుల్లో నిర్బంధం పెరగడంతో అక్కడి నుంచి మావోయిస్టులు తప్పించుకొని జిల్లాలోకి ప్రవేశించి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

## ఎన్నికల్లో కార్నీ విజయం..

### భారత్, కెనడా మధ్య విభేదాలు తొలగనున్నాయా!

మొదటిపేజీ తరువాయి



కెనడా ఎన్నికల్లో లిబరల్స్ పార్టీ భారీ ఆధిక్యంతో విజయం సాధించింది. దీంతో నూతన ప్రధానిగా మార్క్ కార్నీ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ కార్నీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో కాలంగా భారత్, కెనడా ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, చట్టపరమైన పాలన పట్ల దృఢమైన వైఖరి, నిబద్ధతను ప్రదర్శిస్తున్నాయని మోదీ అన్నారు. కెనడాతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానకి, ప్రజలకు మరిన్ని అవకాశాలు కల్పించడానికి భవిష్యత్తులో ఆ దేశంతో కలిసి పని చేయడానికి ఉత్సాహంగా ఎదురు చూస్తున్నామని తెలిపారు.

ఇటీవల కెనడాతో సహా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. దీంతో అగ్రదేశంతో కెనడాకు విభేదాలు నెలకొన్నాయి. అంతే కాకుండా ఆ దేశంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రధాని పదవితో పాటు, పార్టీ నాయకత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో నూతన ప్రధాన మంత్రిగా మార్క్ కార్నీ నియమితులయ్యారు. ట్రూడో భారత్‌కు వ్యతిరేకంగా వెళ్లినప్పటికీ కార్నీ అధికారం చేపట్టినప్పటి నుంచి భారత్‌కు మద్దతుగానే ఉన్నారు. దీంతో కెనడా- భారత్ మధ్య విచ్ఛిన్నమైన సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారత్‌తో దౌత్య, వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నాలు చేస్తామని అనేకసార్లు బహిరంగంగా ప్రకటించారు.

భారత్‌తో సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి కృషి చేస్తామని కార్నీ పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగిఉంటారన్నారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునర్నిర్మితమవుతున్న సమయంలో భారత్, కెనడా వంటి దేశాలు భాగస్వామ్య ఆర్థికవ్యవస్థను నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని తాను నమ్ముతున్నానని తెలిపారు. తాము అధికారం చేపట్టగానే న్యూఢిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. కెనడా, భారత్ మధ్య అధికారిక ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకుంటామన్నారు. దీంతో ఇరుదేశాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు మెరుగవ్వనున్నాయి. ఆ దేశంలో చదువుకోవాలనుకునే భారత విద్యార్థులకు కూడా ఇవి ఉపయోగపడతాయి.

**భారత్‌పై ట్రూడో అక్కసుతో విభేదాలు..**

దశాబ్దాల తరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య 2013 నుంచి సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. భారత నిఘా సంస్థలకు ఎటువంటి ఆధారాలు చూపకుండానే కెనడా సర్కారు నిందలు మోపింది. ఈ ఆరోపణలను భారత్ ఖండించింది. దీంతో ఇరు దేశాలు పరస్పరం దౌత్యవేత్తలను వెనక్కి పంపించాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది.

# ఆర్డీటీ సంస్థ.. ఓ కల్పతరువు

- ఐదున్నర దశాబ్ధాలుగా మానవత్వంతో సేవలు
- కేంద్రం చర్యలతో ఆర్డీటీ మనుగడకు ప్రమాదం
- తాజాగా ఆర్డీటీ సెట్ నిలిపివేతతో పేద విద్యార్థులపై ప్రభావం
- ఆర్డీటీ సేవలు సజావుగా సాగేలా చూడాలి
- తక్షణం ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి
- ముస్లిం ఐక్యవేధిక శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు. గౌస్ ఖాన్. డిమాండ్ చేస్తున్నారు.



**జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 29:** కరువు జిల్లా అనంతపురానికే కాకుండా ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణలోని అనేక గ్రామాలకు ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ఓ కల్పతరువు వంటిదని ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షుడు వసీమ్ బేగ్ తెలిపారు. ఆర్డీటీకి ఒక మతం, ఒక ప్రాంతం అనేది లేదని స్పష్టం చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా పేదల అభ్యున్నతి కోసం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అహర్నిశలు కృషి చేస్తోందని చెప్పారు. ఐదున్నర దశాబ్ధాలుగా మానవత్వంతో సేవలు అందిస్తున్న ఆర్డీటీ నేడు ప్రమాదంలో పడిపోతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధరించకపోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఆర్డీటీ సేవలు సజావుగా సాగేలా చూడాలని కోరారు జిల్లాలో పేదరిక నిర్మూలన, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ప్రజలకు విద్య, వైద్యం తదితర రంగాల్లో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవా కార్యక్రమాలు చేపడుతోంది. బార్సిలోనాలో జన్మించి, స్పానిష్ ఆర్మీలో సైనికుడిగా పనిచేసి తెలుగుగడ్డపై కాలుమోపి ఆర్డీటీ సంస్థ ద్వారా అనంతపురం జిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలోని ఆరు జిల్లాల్లో ప్రజలకు సేవలందిస్తూ 'అనంత కరుణామయుడు'గా పేరుపొందారు శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆర్డీటీ గురించి తెలియని వారు ఉండరు. మరీ ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా వంటి కరువు ప్రాంతంలో ఆర్డీటీ అందిస్తున్న సేవలు చిరస్మరణీయం. 1969లో ఆర్డీటీని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారు స్థాపించగా మానవత్వానికి హద్దులు లేవన్న రీతిలో ఈ సంస్థ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. 2009లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారు కన్నుమూశాక ఆర్డీటీ నిర్వహణను ఆయన సతీమణి అన్నే ఫెర్రర్ గారు, వారి కుమారుడు మాంఛో ఫెర్రర్ గారు చూస్తున్నారు. ఆర్డీటీ అనేది మతపరమైన, రాజకీయపరమైనది కాదు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా దాదాపు 3,500 గ్రామాల్లో గ్రామీణాభివృద్ధి పనులను, కుటుంబాల ఆదాయం పెంచే పనులు చేస్తోంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన 4.5 లక్షలకు పైగా ప్రజలు సేవలందుకుంటున్నారు. విద్య, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, సమాజ ఆరోగ్య అభివృద్ధి కోసం క్రీడలను నిర్వహిస్తోంది. జిల్లా నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ సంస్థల మన్ననను ఆర్డీటీ సంస్థ పొందింది. అనంతపురం నగర శివారులో 32 ఎకరాల విస్తీర్ణంతో 2002లో ప్రారంభించిన స్పోర్ట్స్ సెంటర్ (అనంత క్రీడాగ్రామం) క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, జూడో, టెన్నిస్ తదితర క్రీడల్లో జాతీయ, అంర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తోంది. 1,433 సప్లిమెంటరీ విద్యాలయాల ద్వారా 2,801 ప్రాజెక్ట్ గ్రామాల్లో ఆర్డీటీ విద్యను అందిస్తోంది. ఏటా ఆర్డీటీ సెట్ నిర్వహిస్తూ పేద విద్యార్థుల ఉన్నత చదువుకు తోడ్పాటునిస్తోంది. 8,112 స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తోంది. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారు, వికలాంగులకు వేలసంఖ్యలో పక్కాగృహాలను నిర్మించి ఇచ్చింది. ఇప్పటి వరకు 84791 ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. కరోనా సమయంలో ఎందరో పేద ప్రజలకు ఆర్డీటీ ఆయువు పోసింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిలో ప్రతి సంవత్సరం 8.5 లక్షల మంది రోగులకు సేవలు పొందుతున్నారు. ఆర్డీటీ సంస్థ బత్తలపల్లి, కణేకల్లు, కళ్యాణదుర్గంలలో ఆసుపత్రులను నిర్వహిస్తోంది. ఏటా లక్షల మంది అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లకు చికిత్స అందిస్తోంది. ఐదున్నర దశాబ్ధాలుగా ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌కు ఆపదొచ్చింది. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ మనుగడకు విదేశీ నిధులే కీలకం. ఆర్డీటీ సంస్థకు సంబంధించి నిధుల వినియోగానికి అవసరమైన ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్) యాక్ట్ కింద అనుమతులు పునరుద్ధరణను నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సంస్థ సేవలు ఒక్కొక్కటిగా నిలిచిపోయే పరిస్థితి వస్తోంది. తాజాగా పేద ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఏటా ఆర్డీటీ నిర్వహిస్తున్న ఆర్డీటీ సెట్ రద్దు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. దీంతో ఎంతో మంది పేద విద్యార్థుల ఉన్నత చదువుకు ఆటంకం కలుగుతుంది. అదేవిధంగా ఆర్డీటీలోని కీలకమైన ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణం, పొదుపు సంఘాలు, గ్రామీణ క్రీడలు, పారా ఒలింపిక్స్, దివ్యాంగ సేవలు, ఉపాధికి ఊతమిచ్చే ట్రైనింగ్ ప్రోగ్రాం, స్కాలర్షిప్ ప్రోగ్రామ్స్ సేవల్లోనూ అంతరాయం కలుగుతోంది. ఇలాంటి తరుణంలో దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డీటీని రక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన మీకు తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటీ అందిస్తున్న సేవలు తెలియనివి కావని భావిస్తున్నాను. తక్షణమే ఆర్డీటీ సేవలు పునరుద్ధరించేలా, ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ముస్లిం ఐక్యవేధిక శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు గౌస్ ఖాన్.

## డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్ నియామకంపై హర్షం.




**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 29:** కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ గా ఎర్రగుండ్ల జయప్రకాష్ ను నియమించడం పట్ల ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్



**ధర్మ వరం,జన సముద్రం న్యూస్,ఏప్రిల్,29:** ఎలక్ట్రానికి ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ తనిఖీ చేశారు.మంగళవారం ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న ఈవిఎం యంత్రాలు,వివిప్యాట్ లు భద్రపరిచిన గోడౌన్ ను తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు,సిసి కెమెరాలు పనితీరు,అగ్నిమాపక దళ పరికరాలు మొదలైనవి పరిశీలించారు.అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు.ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు,ఆర్డిఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారిని అభినందించిన ఇల్లపల్లి హైస్కూల్ స్టాఫ్



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు ఏప్రిల్:29** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఈ విద్యా సంవత్సరం ఎస్ ఎస్ సి ఫలితాలలో విజయఢంక మ్రోగించి రాష్ట్రంలో ఆరవ స్థానం నిలబెట్టుకోవడం విద్యాఅభిమానులందరికీ ఆనందదాయకం.ఈ విజయానికి ముఖ్య కారకులైన జిల్లా విద్యాశాఖ అధికారి కె .వాసుదేవరావు,జిల్లా ప్రధానోపాధ్యాయసంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకటరమణారావు,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పప్పు శ్రీనివాస రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ తమలంపూడి ఈశ్వరరెడ్డి,ట్రెజరర్ తాడి రామచంద్రారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు రొంగల సూర్యనారాయణలు అభినందన సభలోపాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా డి ఎస్ ఈ ఓ కే.వాసుదేవరావు మాట్లాడుతూ ఈ విజయం వారితోపాటు సహకరించిన అన్ని స్థాయిలలో అధికారులు, జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం, ఉపాధ్యాయుల వల్ల సాధ్యపడిందని తెలియజేశారు.

## పదో తరగతి టాపర్లకు జూలకంటి భారీ నజరానా



**జన సముద్రం న్యూస్ మాచర్ల ఏప్రిల్ 29,** మాచర్ల : పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, విద్యాలయాల ఉపాధ్యాయులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి భారీ నగదు ప్రోత్సాహకాలు ప్రకటించారు. మొత్తం రూ.10 లక్షల విలువైన నజరానాలను ఆయన ప్రకటించటం విశేషం.మాచర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 600కు 598, 596 మార్కులు సాధించిన పావని, సమీరాలకి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నగదు బహుమతిని జూలకంటి వెల్లడించారు. అదే విధంగా, 593 మార్కులు సాధించిన అమూల్యకు రూ.50,000 ప్రోత్సాహకంగా ప్రకటించారు.580కి పైగా మార్కులు సాధించిన మరో 13 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇంతకే ఆగని జూలకంటి, పదో తరగతిలో 85 శాతం పైగా ఉత్తీర్ణత సాధించిన ప్రతి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయునికి రూ.10,000 చొప్పున నజరానా ప్రకటించారు. విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు.

## ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన యూనిట్ ఇన్చార్జ్



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, వెల్దుర్తి మండలం** నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు పుట్టినరోజు సందర్భంగా వెల్దుర్తి మండలం టీడీపీ యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు ఎంపీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంజినేయులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ పై ఉండాలని ఎంపీ నీ ఉద్దేశించి అన్నారు.

## ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేణు



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, మాచర్ల** తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు వేణు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా వేణు అన్నారు.

## నాటుసారా నిర్మూలనకు మాచర్ల ఎక్సైంజ్ స్టేషన్ పరిధిలో జరిగిన నవోదయం - 2 కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 29** ది. 29.04.02025 న మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు కె.మణికంఠ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ పల్నాడు వారు మరియు జి. సూర్యనారాయణ అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్ఫోర్స్మెంట్) గుంటూర్ వారు నవోదయం -2.0 కార్యక్రమములో భాగంగా మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో నాటు సారా నిర్మూలనకు నియమించిన అడాప్షన్ ఆఫీసర్ తో నాటు సారా నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలు గురించి చర్చించారు. అలాగే మాచర్ల పట్టణము నందు గల బెల్లం వ్యాపారులతో సమావేశం ఏర్పరిచినట్లు మాచర్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## కాలినడకన వెళ్ళి శ్రీలక్ష్మి గణపతి స్వామి వారిని దర్శించుకొని,మొక్కుచెల్లించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి





**జనసముద్రం న్యూస్: బిక్కవోలు,ఏప్రిల్:29** తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం అనపర్తి శాసనసభ్యులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మి,డాక్టర్ నల్లమిల్లి సనాతని మరియు కుటుంబసభ్యులు మంగళవారం ఉదయం రామవరం నుండి కాలినడకన బయలుదేరి రామవరం,రాయవరం, కొమరిపాలెం,తొస్సిపూడి,పందలపాక, ఊలపల్లి, బిక్కవోలు గ్రామాల మీదుగా దాదాపుగా 25 కిలోమీటర్లు కాలి నడకన మొక్కవోని దీక్షతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీగణపతి ఆలయానికి చేరుకుని శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారిని దర్శించుకొని,మొక్కును చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ నాయకులు,బిక్కవోలు గ్రామ ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# రాజ్యసభ సీటును భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పాక వెంకట సత్యనారాయణ కు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేసిన

- బిజెపి పార్టీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి



**కదిరి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 29:-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును ఉమ్మడి ఎన్డీఏ కూటమి తరపున భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పాక వెంకట సత్యనారాయణ కి కేటాయించడం రాష్ట్రంలోని కూటమి పార్టీల మధ్య ఉన్న పరస్పర విశ్వాసం, సహకార భావనకు స్పష్టమైన నిదర్శనమని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింత కుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి మరింత వేగం ఇవ్వనున్నది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి,విశ్లేషణతో కూడిన నాయకత్వంలో,టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వములో భాగస్వామిగా పని చేస్తూ రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నదని ఆయన అన్నారు.రాజ్యసభకు సాధారణ కార్యకర్తకు అవకాశమివ్వడం ద్వారా భారతీయ జనతా పార్టీ ఒక సామాన్య కార్యకర్తకూ గౌరవం కలిగించే పార్టీ అనే సంగతి మరోసారి రుజువయ్యిందన్నారు.ఇది కార్యకర్తలకు మాత్రమే కాకుండా యువతలో దేశ సేవ పట్ల ఆసక్తిని పెంచేలా పనిచేస్తుందన్నారు.భవిష్యత్తులోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఎన్డీఏ కూటమి నిరంతరం శ్రమిస్తుందని స్పష్టం చేశారు.రాజ్యసభ స్థానం బిజెపి కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాటు సారా పై ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు



**జనసముద్రం న్యూస్ కుకునూర్:ఏప్రిల్ 29**
29.04. 20 25వ తేదీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ , ఏలూరు వారి సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల కుకునూరు మండలంలో శ్రీధరావేలేరు గ్రామము లో సారాయి తయారీ కి సిద్ధముగా వున్న 1200లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసినమని మరియు 15 లీటర్లు సారాయి ని స్వాధీనం చేసుకుని 1.జాటోత్తు నాగేష్, 2.వంకుడోతూ సాయి కిరణ్, 3.దరువాత్తు రాము అనే ముగ్గురు వ్యక్తుల మీద కేసులు నమోదు చేసి జంగారెడ్డిగూడెం కోర్ట్ నందు హాజరు పరుచగా, రిమాండ్ విధించారు.ఈ దాడులో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ బోగేశ్వరరావు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు అని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు.

## చింతలపూడి మండలంలో రేచర్ల గ్రామంలో ఐదు లీటర్ల నాటు సారాయి స్వాధీన చేసుకున్న ఎక్సైంజి సీఐ పి అశోక్



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 29**
ఏలూరు శ్రీలత మేడం మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు ఏ ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి మండలంలో రేచర్ల గ్రామంలో ఐదు లీటర్ల నాటు సారాయి స్వాధీన పరుచుకుని మరియు 50 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి బాణావతి సాయి అని వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేసినారని చింతలపూడి ఎక్సైజ్ సీఐ పి. అశోక్ తెలిపినారు మరియు నాటు సారాయి నిర్మూలనకై నవోదయం 2.0 ఎంపీడీఓ, ఎమ్మార్వో, సంబంధిత సిబ్బంది గ్రామస్తులతో నిర్వహించడమైనది. ఈ దాడులలో మరియు కార్యక్రమంలో ఎస్సై జే. జగ్గారావు కానిస్టేబుల్స్ మూర్తి, రమేష్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ గారు నా స్థలాన్ని నాకు ఇప్పించండి...!

- జనసేనా పార్టీ కార్యకర్త ఆలం వెంకటయ్య...!




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 29 జన సముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా, రాజంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద నేడు మంగళవారం ఆలం వెంకటయ్య తహసీల్దార్ పీర్ మునిష తో మాట్లాడుతు...రాజంపేట ఆర్టీసీ డిపో వెనుకాల ఉన్న సాయిబాబా మందిరం వెనుకాల ఉన్న ఒకటిన్నర ఎకరా స్థలన్ని కొందరు రైల్వే కోడూరు మరియు రాజంపేట కు సంబందించిన రాజకీయనాయకులు కబ్జా చేసేరు. వాళ్ళు కబ్జా చేసిన దంట్లో నా స్థలం ఉంది నాకు రావాల్సిన స్థలాన్ని నాకు ఇప్పించాలని నిరాహార దీక్ష చేస్తున్నాడు. రెవెన్యూ వారు కబ్జాకోరుల పైన ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి అంటున్న ప్రజలు, రాజకీయ వేత్తలు, విద్యా వాంతులు, చెప్పుకొస్తున్నారు

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విరివిగా మొక్కలు నాటాలి అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 29:-**
అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విరివిగా మొక్కలు నాటాలి అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు అటవీశాఖ,ఎన్ హెచ్ ఎ,ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ శాఖ,వివిధ శాఖల అధికారులతో 2025 సంవత్సరమునకు మొక్కలు నాటే కార్యక్రమం పై ముందిస్తూ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్రపంచ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,దేవాలయాలు,చర్చిలు,మసీదులు,చెరువు గట్లపై,బంజారా భూములు, మొదలైన ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలనిసంస్థాగతంగా నాటేందుకు ఎన్ని మొక్కలు అవసరమో జాబితాను డీఎఫ్ఓకు సమర్పించాలి.మీకు ఎంత అవసరమో ప్లాంటేషన్ను సాధించడానికి ఒక వారంలోపు సైట్లను గుర్తించడం.అధికారులను ఆదేశించారు.32 మండలాలకు చెందిన మండల ప్రత్యేక అధికారులు మరియు సంబంధిత శాఖల హెచ్ఓడీలకు డి ఎఫ్ ఓ జాబితాన సమర్పించాలని తెలిపారు.174065 హెక్టార్ల భూమి నందు 10 లక్షల 43 వేల మొక్కలు నాటాలని తెలిపారు,మునగ,కరివేపాకు, నిమ్మ, దానిమ్మ,మొదలైన మొక్కలను కూడా నాటాలని తెలిపారు,జాతీయ రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటాలని అందుకు జాతీయ రవాణా అధికారులు ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు.పవర్ ప్రజెంటేషన్ను తిలకించారు. డి ఆర్ డి ఏ,బి డబ్ల్యు ఎం ఎ పంచాయతీరాజ్ శాఖ, పరిశ్రమల శాఖ,వ్యవసాయ అనుబంధ రంగాల అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి నరసయ్య,డిపిఓ సమత, జిఎం ఇండస్ట్రీ నాగరాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఉద్యమానికి వ్యతిరేక పోరాటానికి 211రోజులు




**జనసముద్రం న్యూస్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఏప్రిల్29**
పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అపాలని 211వ రోజు నిరసన దీక్షలో ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. పద్మ, వై. సత్యవతి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రైవేటీకరణ పై రాష్ట్ర లో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం కూడా స్పందించాలి. 210 రోజులు అవుతున్నా హాస్పిటల్ ప్రైవేటుపరం పై స్పందించాలని కోరుతున్నాం. హాస్పిటల్ టెండర్కు వచ్చిన వారిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాతత్వం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు. టెండర్ మే5 కి వాయిదా వేయడం కాదు పూర్తిగా టెండర్లు రద్దు చేయాలి. ఈ వాయిదాలు వేయడం కూడా కార్మిక వర్గ పోరాట ఫలితమే.పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బొట్టా. ఈశ్వరమ్మ, కె.అనురాధ,కె. పార్వతి, కె.జనార్ధనమ్మ, కె. సంతోషం, జి. మణి, లీలావతి, వి. లక్ష్మి, ఎస్. విజయలక్ష్మి, వి. ప్రభావతి, Ch. సుమిత్ర ఓ. విజయ,ఆర్. భవాని తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ లో మరింత రాణించండి



**జన సముద్రం న్యూస్ ఆత్మకూరు**
ప్రభుత్వ స్కూల్లో చదివినా.. కార్పొరేట్ కి ఏమాత్రం తీసిపోకుండా పదో తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన మీరు భవిష్యత్ లో మరింత ఎదగాలని ఎంపీపీ సుబ్బర హేమలత ఆకాంక్షించారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇటీవల వెలువడిన పదోతరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సామాన్య రైతు కూతురు అయిన భార్గవి ప్రభుత్వ స్కూల్లో చదువుకుని 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అలాగే మిగతా ఐదుగురు షామీహా 565, బాబా ఫక్రుద్దీన్ 559, శ్రీలిఖిత 557, షాహిర్ 554 మార్కులు సాధించిన వీరంతా కూడా సామాన్య కుటుంబాలకు చెందిన వారే కావడం గర్వంగా ఉందన్నారు. భవిష్యతులో మరింత రాణించి తల్లితండ్రులకు, మండలానికి మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మనాయక్, ఎంపీడీఓ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థులు ఇన్ని మార్కులు సాధించడం అంటే సామాన్య విషయం కాదని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఎంఈవో నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు ఇన్ని మార్కులు సాధించడం వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని.. వారి కష్టం వృథా కాకుండా ఐదుగురు విద్యార్థులు 550 పైచిలుకు మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అతిథులతో కలిసి ఎంపీపీ విద్యార్థులకు షీల్డులు అందించి , శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ లీమారోస్, ఎంఈవో కార్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉర్వా ఐటి కంపెనీకి భూ కేటాయింపులు రద్దుచేయాలి




- రూరల్ తహశీల్దార్ ఆఫీస్ ఎదుట సిపిఎం ధర్నా

**జనసముద్రం న్యూస్,కాపులుప్పాడా,విశాఖపట్నం,ఏప్రిల్29,**
విశాఖలో అత్యంత ఖరీద్కైన భూములను పేరు ఊరు లేని ఉర్వా క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి రాష్ట్ర టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం హిల్ నెంబర్ 3లో టిసిఎస్కు కేటాయించిన దగ్గరే 3.6 ఎకరాల భూమిని మరియు కాపులుప్పాడలో 56ఎకరాలు భూమిని కేటాయించింది. ఇది ఒక బోగస్ కంపెనీ. తక్షణమే ఈ కంపెనీకి కేటాయించిన భూములను వెనుక్కు తీసుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ డిమాండ్ చేసారు. ఉర్వా సాఫ్ట్వేర్ కంపెనీకి భూ కేటాయింపును నిరశిస్తూ మంగళవారం ఉదయం విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గత రెండు నెలలు క్రితం రిజిస్ట్రేషర్ అయిన బోగస్ కంపెనీ విలువైన ప్రభుత్వ భూములను ఉద్యోగాల పేరిట కేటాయించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఉర్వా కంపెనీ యజమాని ఎవరో తెలియదు. సాఫ్ట్వేర్ మార్కెట్లో దానికున్న గుర్తింపు, ఇప్పటివరకు సాధించిన విజయాలు, ఎంత మందికి ఉపాధి కల్పించింది వంటి అంశాలను పరిశీలన చేయకుండా భూములు కేటాయించిందంటే రాష్ట్ర కూటమి ప్రభుత్వ పెద్దలకు బినామీ కంపెనీ అని అనుమానించాల్సి వస్తుందన్నారు. నేడు లక్షలాది మంది పేదలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ భూములను ప్రైవేట్వారికి కట్టబెట్టడం సరైంది కాదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన పేరుతో ప్రైవేట్ వారికి ప్రభుత్వ భూములు ఇవ్వడంకంటే ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించినట్లు అయితే లక్షలాది మందికి శాశ్వత ఉపాధి లభిస్తుందన్నారు. ఇప్పటికే విశాఖపట్నంలో ఐటి సంస్థలతో చేసుకున్న ఎంఓయుల ప్రకారం ఎంతమందికి ఉపాధి కల్పించాయో సమీక్ష చేసినట్లైతే ఈ కంపెనీల భాగోతం తేటతెల్లమౌతుంది. అతితక్కువ వేతనాలు చెల్లిస్తూ రోజుకు 12 గంటలకు పైగా పనిచేయించుకుంటున్నాయని గుర్తుచేసారు. తక్షణమే ప్రభుత్వ భూములను ప్రజా ప్రయోజనాలకే వినియోగించే విధంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్కు వినతిపత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జిల్లా కమిటీ సభ్యులు డి.అప్పలరాజు, వి.నరేంద్రకుమార్, జోన్ కమిటీ సభ్యులు పి.శంకరరావు, కె.కుమారి, ఐ.సి.నాయుడు, పి.రాజ్కుమార్, డి.కొండమ్మ, డి.నాగరాజు, ఎం.లక్ష్మి, ఎన్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏ పీ ఎం డి సి స్కూల్లో...!! "జమాల్ రూటే వెరప్ప"...??

- ఏపిఎండిసి పబ్లిక్ స్కూల్ నాన్ టీచింగ్ మహిళలను వేధించిన సూపర్వైజర్ జమాలను విధుల నుండి తొలగించాలి...!
- లైంగిక వేధింపుల కేసు నమోదు చేయాలి...!!పోలీస్ స్టేషన్లో మహిళలు ఫిర్యాదు...!!!









**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 29 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసీ పబ్లిక్ స్కూల్ నాన్ టీచింగ్ సిబ్బందిని , హౌస్ కీపింగ్, స్కావెంజర్స్, కేర్ టేకర్ గా, పనిచేస్తున్న మహిళలను లైంగిక వేధిస్తున్న సూపర్వైజర్ జమాలని తక్షణం విధుల నుండి తొలగించాలని ,మహిళ వేధింపుల కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గతంలో అనేకసార్లు, కాంట్రాక్టర్ మహేష్ , హెచ్ఎం రేవతి , సిపిఓ సుదర్శన్ రెడ్డి కి, ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది ఫిబ్రవరి రెండో తేదీన, హెచ్ఎం ద్వారా, ఎండి కి ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో, ఈ మహిళలు కూడా చైర్మన్, రూపానంద రెడ్డి , శాసనసభ్యులు, అరవ శ్రీధర్ దృష్టికి, కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. కూడాచైర్మన్ రూపానంద రెడ్డి , స్కూల్ చైర్మన్, మహేష్ కి ఫోన్ చేసి జమాల్ ని పక్కన పెట్టమని గతంలో ఆదేశించారు. ఒక్క నెల మాత్రం పక్కన పెట్టి , తిరిగి బాధ్యతలు అప్పజెప్పడం ఫలితంగా, వారిపై మరింత కక్ష పెంచుకొని తిరిగి రెట్టింపువేధింపులకుగురిచేస్తున్నారన్నారు.అందులో భాగంగా ఓ మహిళ లక్ష్మి కేర్ టేకర్,శనివారం మధ్యాహ్నం గార్డెన్లో వంగి పని చేస్తుంటే, జమాలుఫోటోలు తీసిందు. ఆమె ఎందుకు ఫోటోలు తీస్తున్నావ్ అని అడిగినందుకు మీ ఇంట్లో తీసానా, అని బెదిరిస్తూ మీదికి దాడికి ప్రయత్నం చేశారు. ఆత్మ రక్షణ కోసం పక్కకు తోసేసిందని, అక్కడ పనిచేస్తున్న మరో నలుగురు, మహిళ కార్మికులు, ఎందుకు ఇటువంటి పనులు చేస్తున్నావంటే, వారిని కూడా నానా బూతులు తిట్టారన్నారు. విజిలెయ్యడం, కనుసైగల్ చేయడం, మహిళ బాత్రూం డోర్లు తట్టడం, డబల్ మీనింగ్ మాట్లాడడం, తన చెప్పినట్లు వింటే పని చెప్పను, లేకుంటే వేధింపులు తప్పు అని బెదిరిస్తున్నారు. ఈ విషయం హెచ్ఎం రేవతి గారికి ఫిర్యాదు చేయగా, ఎటువంటి చర్యక తీసుకోకపోగా, పై అధికారుల్ని ప్రశ్నిస్తావా, అని ఆ మహిళని రేపటినుండి డ్యూటీకి రావద్దని ఆదేశించింది. ఈ విషయం యూనియన్ నాయకులు, స్కూలుకు వచ్చిన కాంటాక్ట్ మహేష్ని, నిలదీయగా ,ఎటువంటి స్పందన లేదని, సిపిఓకు చెప్పుకోండి, అనే సమాధానం చెప్పి వెళ్లిపోయారు. మంగళవారం ఎటువంటి నోటీసు లేకుండా, కారణం చెప్పకుండా, బాధితురాల్నే నోటి మాటలతో విధులకు రావద్దని చెప్పడంతో, తోటి మహిళలు ఆగ్రహం వ్యక్తం చేసి అందరూ విధులు బహిష్కరించారు. సిపిఓ సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. విచారిస్తామన్నారు. మహిళలకు రక్షణకు లైంగిక వేధింపుల నిరోధన కమిటీ, కలెక్టర్ ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.అనంతరం ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై గారికి వ్రాత మూలకంగా ఫిర్యాదు చేశారు. విచారించి కేసు నమోదు చేస్తానని చెప్పారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య, బాధితులు, కే .లక్ష్మి, బి సురేఖ, పి. లక్ష్మీ ప్రసన్న, కే జయలక్ష్మి, బి హేమలత, ఈ సౌజన్య, టి రాజామణి, టి లింగమ్మ, ఎం సుగుణ, కే మేరీ, జె వరలక్ష్మి, ఎస్ రాధా ,ఎల్ మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి ఆలయంలో పరుశురామ జయంతి వేడుకలు.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్ల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరు లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో పరుశురాం పరివార్ హిందూ సంస్థ మరియు విశ్వహిందూ మహాసంఘ్ భారత్ వారి ఆధ్వర్యంలో పరశురాముని యొక్క జయంతిని పురస్కరించుకొని పరశురామ జయంతి ఆరాధన కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ గారు మాట్లాడుతూ విష్ణుమూర్తి అవతారాల లోని ఆరవ



అవతారం పరశు రాముని అవతారం అని, ఇప్పటికీ ఆయన చిరంజీవి గా దక్షిణ భారతదేశంలో ని మహేంద్ర గిరి శిఖరం వద్ద పరశురాముడు అనే గ్రామంలోని ఆలయంలో ఉన్నాడని, సూర్యోదయానికి ముందే హిమాలయలకు వెళ్ళి తపస్సు చేసుకొని, సూర్యాస్తమయం తర్వాత ఆలయం కు చేరుకుంటారని అక్కడి ప్రజలు నమ్ముతారని, అలాంటి పరశురాం పరివార్ హిందూ సంస్థ పేరుతో ఉన్న సంస్థ లో ధర్మ రక్షణ చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, కళ్యాణ్, హనుమంతు, బాలకృష్ణ, గోవర్ధన్, ప్రమీల, జయ, ఇందూ, లక్ష్మీ, అనిత మరియు పరశురాం పరివార్ సభ్యులు పాల్గొన్నారు.

## మిస్సయిన యువకుని మృతదేహం లభ్యం



**జన సముద్రం వెంకటాపురం ఏప్రిల్ 29:**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రం జక్కుల వారి వీధికి చెందిన వాసం రవి కిరణ్ ఈనెల 24వ తేదీన తప్పి పోగా మంగళవారం మృతదేహం లభ్యమయింది. మిషన్ భగీరథలో తాత్కాలిక పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న వాసం రవి కిరణ్ తప్పిపోయిన ఆరు రోజుల తర్వాత మంగళవారం వెంకటాపురం నుండి రాచపల్లి, మల్లాపురం వెళ్లే రహదారి ప్రక్కన విగత జీవిగా పడి ఉన్నాడు. మృతదేహం బాగా దెబ్బతిన్నట్లు సమాచారం. పోలీసుల సమాచారం ప్రకారం ఈనెల 24వ తేదీన మిషన్ భగీరథ నీరు వదలడానికి మోటార్ సైకిల్ తీసుకొని వెళ్లిన అతను తిరిగి రాలేదని అతని తల్లి వాసం సాలమ్మ అన్నిచోట్ల వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో ఆమె 25 తేదీన పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని. వడదెబ్బకు గురై అస్వస్థత కలిగి వి.ఆర్.కె పురం గ్రామ శివారులోని పాలెం ప్రాజెక్టు కాలువ సమీపంలో పడిపోగా, అది నిర్మానుష్య ప్రదేశమై ఎవరూ చూడకపోవడంతో మృతుడు చనిపోయినట్లుగా తెలుస్తుంది. అతని మృతదేహాన్ని మృతుని తల్లి వాసం సాలమ్మ గుర్తించగా ఆమె ఇచ్చిన వాంగ్మూలం మేరకు దర్యాప్తు కొనసాగుతున్నదనీ ఎస్సై తిరుపతి రావు మీడియాకు తెలిపారు.

## 139వ మేడే ని జయప్రదం చేయండి.



**మహేబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**

మహేబూబాబాద్ జిల్లా ప్రపంచ కార్మికదినోత్సవం మేడే ని విజయవంతం చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గల సాంబశివ, మాతవైష్ణవి,పూర్ణా,వెంకటేశ్వర పెంకు ఫ్యాక్టరీ లలో మీటింగులు జరిపి ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %ాఖ%. మదార్ పాల్గొని మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గం మే 1న మేడే ని తమ హక్కుల దినంగా ఎర్రజెండా నీడలో జరుపుకుంటారు. ఎంతో మంది ఆత్మ బలిదానాల తో ఎనిమిది గంటల పనిదినంగా సాధించుకొంటే కేంద్రంలో అధికారం లో ఉన్న నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న కార్మికుల హక్కులను కాలరాసే విధగా కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేసిందన్నారు. కార్మిక చట్టాల సవరణ వల్ల యావత్ దేశ కార్మికులకి తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు,ఈ కార్మిక చట్టాల సవరణ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. దేశంలో లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామిక వేత్తలకు,కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కేంద్రం ప్రభుత్వం కట్టబె డుతుందన్నారు. అందుకనే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతరేక విధానాలను ఎండగడుతూ,కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేవరకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని, 139వ మేడే లో పెంకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇంకా ఈ కార్త్యమంలో యూనియన్ నాయకులు దుర్గా ప్రసాద్, భాస్కర్ రెడ్డి, కోటయ్య, పాషా, ఆదినారాయణ, సంక్రు, రాంబాబు, శ్రీరాములు, స్వరూప, శంకర్ తదతరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి..

- **టా ప్ర కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్.**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ రిపోర్టర్ ఏప్రిల్ 29**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వము గత ప్రభుత్వం మాదిరిగానే తాత్సారం చేయడము సరైనటువంటి విధానం కాదని పెండింగ్ లో ఉన్నటువంటి ఐదు డిఏ లను వెంటనే విడుదల చేస్తూ నూతన పిఆర్సిని జూలై 2023 నుండి అమలు చేయడమే కాకుండా మార్చి 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ కు పెన్షనర్స్ బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.. పెన్షనర్స్ అంటేనే వృద్ధులని అనేక అనారోగ్య సమస్యలకు గురిగావడానికి ఆస్కారం ఉన్నందున ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి వైద్యాన్ని అందించడంతోపాటు అదే విధంగా కార్పొరేట్



మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ లో గరిష్ట పరిమితి లేని నగదు రహిత నాణ్యమైనటువంటి వైద్యము పెన్షనర్స్ కి అందునట్లు చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. కార్యక్రమంలో టా ప్ర జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ ,జిల్లా ఉపాధ్యక్షులు బొం గో నీ వెంకటయ్య ,హుజురాబాద్ శాఖ ఉపాధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి ,దొంత హరికిషన్ ,కట్ట నాగభూషణాచారి ,శనిగరం నరేందర్ ,చీకట్ల సమ్మయ్య, రావి కంటి రామకృష్ణయ్య, గౌరీశెట్టి సాంబయ్య ,సయ్యద్ మునీరుద్దీన్ ,గరిగ చంద్రయ్య ,తాటిపాముల కనుకయ్య , మండల వీరస్వామి ,గాజర్ల బుచ్చిరాజం ,గాజ గంగయ్య,తదితరులు పాల్గొన్నారు

# పశుపతినాథ్ స్వామి దేవాలయంలో భక్తులకు ప్రత్యేక పూజలు

- **హిందూ సమాజం పై తీవ్రవాదుల దాడులను వివరించిన ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి..**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 29 జనసముద్రం న్యూస్**

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశు పతినాథ్ స్వామి దేవస్థానంలో వైశాఖమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మంగళవారం రోజున నిర్వహించి ఆలయమునకు వచ్చినటువంటి భక్తులకు అందరికీ జమ్ము కాశ్మీర్ పహాల్గాం ఉగ్రవాదుల దాడి గురించి వివరించుకుని హిందువుల మీద ఉగ్రవాదుల దాడులు అనేకం జరుగుతున్నాయి పహాల్గాం దాడిలో హిందువుల మీద వారికున్నటువంటి అక్కసు స్పష్టంగా తెలిసేట్లు హిందూ మతంలో ఉన్నటువంటి వారిని అడిగిమరీ దాడి చేసి చంపడం చాలా హేయమైన చర్యగా హిందువులందరూ ముక్తకంఠంతో ఖండించాలి అని తీవ్రవాదులకు భారతదేశంలో ఉండి



సహకరించేటువంటి వారందరినీ కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నామని దూప దీప నైవేద్య సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన బుషి, కోడం రమేష్, అంబాల కిషోర్, అంబాల బాబు,విజయ శ్రీ, జ్యోతి, రజిత, స్వరూప భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శామీర్ పేట పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు

- **లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎస్సై పరశురాం**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్..29)**

జనసముద్రం న్యూస్ శామీర్ పేట్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు సోమవారం రోజున దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి శ్రీధర్ వివరాలను మీడియాతో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్లో ఓ చీటింగ్ కేసులో ఫిర్యాదు దారుడు,అతని కార్యకర్తలను తప్పించేందుకు శామీర్ పేట్ ఎస్సై పరశురాం నాయక్ 2 లక్షలు లంచం డిమాండ్ చేశాడని తెలిపారు.దీంతో ఫిర్యాదుదారుడు ఈనెల 23వ తేదీన ఏసీబీ అధికారులను ఆశ్రయించారని చెప్పారు.అప్పటికే 21వ తేదీన 2 లక్షలు లంచం తీసుకున్నాడని,శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పరశురాం కారులో ఇవ్వగా మరోసారి ఫోన్ చేసి అదనంగా మరో 25 వేలు కావాలని డిమాండ్ చేయగా,ఫిర్యాదుదారుడు 22వేల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించాడని అన్నారు.సోమవారం రోజున మరో 22 వేల రూపాయలు పోలీస్ స్టేషన్ లో ఇవ్వడానికి లంచం ఇవ్వగా ఎస్సై పరశురాం ఆదేశానుసారం పోలీస్ స్టేషన్లోని



చెత్తబుట్టలో వేసి వెళ్ళిపోవాలని ఎస్సై ఫిర్యాదుదారునికి సూచించారని చెప్పారు.ఎస్సై ఆదేశాల మేరకు ఫిర్యాదుదారుడు చిత్తబుట్టలో వేసి వెళ్ళిపోగా ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్ 2 అధికారులు రెడ్ హ్యాండెడ్గా ఎస్సై పరశురామ్ ను పట్టుకున్నామన్నారు.దీంతో ఎస్సై పరశు రాంపై కేసు నమోదు చేసి ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడుగుతే 1064 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా లేదా వాట్సాప్ నెంబర్ 9440 446106 సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు తెలిపారు.

# టిజెయు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ నాగరాజు జన్మదిన వేడుకలు

- **జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.29)**

జనసముద్రం న్యూస్ మోటకొండూర్ మండలానికి చెందిన క్యూ న్యూస్ రిపోర్టర్,తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు జన్మదిన సందర్భంగా జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి,మెమంటో అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకన్న,జిల్లా మహిళా అధ్యక్షురాలు లావణ్య,ఉర్దూ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా



అధ్యక్షులు మొహమ్మద్ సుజావద్దీన్,జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్,కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో పరుశురామ జయంతి వేడుకలు.




**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరు లోని సత్యనారాయణ స్వామి ఆలయంలో పరుశురాం పరివార్ హిందూ సంస్థ మరియు విశ్వహిందూ మహాసంఘ్ భారత్ వారి ఆధ్వర్యంలో పరశురాముని యొక్క జయంతిని పురస్కరించుకొని పరశురామ జయంతి ఆరాధన కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ గారు మాట్లాడుతూ విష్ణుమూర్తి అవతారాల లోని ఆరవ అవతారం పరశు రాముని అవతారం అని, ఇప్పటికీ ఆయన చిరంజీవి గా దక్షిణ భారతదేశంలో ని మహేంద్ర గిరి శిఖరం వద్ద పరశు రాముడు అనే గ్రామంలోని ఆలయంలో ఉన్నాడని, సూర్యోదయానికి ముందే హిమాలయలకు వెళ్ళి తపస్సు చేసుకొని, సూర్యాస్తమయం తర్వాత ఆలయం కు చేరుకుంటారని అక్కడి ప్రజలు నమ్ముతారని, అలాంటి పరశురాం పరివార్ హిందూ సంస్థ పేరుతో ఉన్న సంస్థ లో ధర్మ రక్షణ చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, కళ్యాణ్, హనుమంతు, బాలకృష్ణ, గోవర్ధన్, ప్రమీల, జయ, ఇందూ, లక్ష్మీ, అనిత మరియు పరశురాం పరివార్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు కానాపురం ఎమ్మెల్యే వెడుమ బొజ్జులిపటేల్ ను మర్యాదపూర్వకంగాలికలిసిన జన్నారం మండలం మాల మహానాడు యూత్లిఅధ్యక్షుడు అంబటి శరత్



**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జనరల్ మండలం**

ఏప్రిల్ 29 మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల గ్రామానికి చెందిన జన్నారం మాల మహానాడు యూత్ అధ్యక్షుడు అంబటి శరత్ ఈరోజు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ ను ఉట్నూర్లో ఆయన ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల గుచ్చం ఇచ్చి ఆయనను సత్కరించారు అనంతరం అంబటి శరత్ మాట్లాడుతూ కవ్వాల గ్రామంలో కొన్ని కాలనీలలో సిసి రోడ్లు లేక మరియు డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని వీలైనంత తొందరలో నిర్మించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వినతిపత్రం అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్షణమే గ్రామపంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి ఏ కాలనీలలో డ్రైనేజీలు మరియు సిసి రోడ్లు లేక ఉన్నాయో వాటిని గుర్తించి వెంటనే సిసి రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల మాల మహానాడు యూత్ అధ్యక్షులు అంబటి శరత్ గోపాల నవీన్ మామిడి వెంకటేష్ గోపాల రవి మరియు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియదర్శిని రైజ్ తో లీడ్ కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.29)**

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపాలిటీలోని చెరుకు బాలయ్య ఫంక్షన్ హాల్ లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన "ప్రియదర్శిని రైజ్ తో లీడ్ " కార్యక్రమంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను,తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివ ధనసరి సీతక్క,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిరి శివ చరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్..29)**

జనసముద్రం న్యూస్ చౌటుప్పల్ పట్టణంలోని 17వ వార్డు బచ్చన్ స్కూల్ నుంచి కూరగాయల మార్కెట్ వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పు వెంకటయ్య,షాది ఖానా చైర్మన్ ఎం.డి కరీం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు చేరువలో కొనుగోలు కేంద్రం: మాదాపురంలో ప్రారంభోత్సవం!

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**

మహబూబాబాద్ జిల్లా మండలంలోని మాదాపూర్ గ్రామంలో మంగళవారం రోజు రైతు బాంధవుడు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ చేతుల మీదుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ శుభ సందర్భానికి రైతులు తరలిరాగా, సంఘం పెద్దలు, ఊరి నాయకులు, ప్రభుత్వ అధికారులు సైతం తోడై వేడుకకు వెలుగులు నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ గారు రైతులతో మాట్లాడుతూ… "అన్నం పెట్టే రైతన్నకు సేవ చేయడం జన్మజన్మల పుణ్యఫలం. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం మాదాపూర్ రైతులకు కొండంత అండగా నిలుస్తుంది. పండిన పంటను బజారుకు మోసుకు వెళ్లే బాధ తప్పుతుంది. దళారుల దోపిడీకి ఇకపై తావు ఉండదు. చెమటోడ్చి పండించిన ప్రతి గింజకు ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుంది. కూటి కోసం కోటి విద్యలు అన్నట్లు కాకుండా, కష్టానికి తగిన ప్రతిఫలం నేరుగా రైతు జేబుకే చేరుతుంది" అని ఆనందంగా పలికారు. "రైతన్న పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొంటాం. రైతు సంక్షేమమే మా ప్రభుత్వానికి పరమావధి. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అని ఆయన ఉద్ఘాటించారు. ఏ గ్రేడ్



ధాన్యానికి రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 చెల్లిస్తామని, సన్న రకం ధాన్యానికి అదనంగా రూ. 500 బోనస్ ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. "దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు అని సూచించారు. ధాన్యంలో 17% తేమ శాతం నిబంధన తప్పనిసరి అని ఆయన గుర్తు చేశారు. నిబంధనల ప్రకారం తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో ధాన్యం దించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సన్న ధాన్యానికి బోనస్ కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే లభిస్తుందని, ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తే ఈ ప్రోత్సాహకం వర్తించదని ఆయన తేల్చి చెప్పారు. ఈ విషయంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీ, గోనె సంచుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి క్వింటా ధాన్యానికి రైతులకు పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా చూడాలని, అందుకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు తనకు అందజేయాలని ఆయన అధికారులను కోరారు. "రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కంకణం కట్టుకుంది. చేసేది లేకున్నా చెప్పేది లేదు అన్నట్లు కాకుండా, మేము చేసి చూపిస్తున్నాం. ప్రతి పంటకు సరైన మద్దతు ధర కల్పించడమే మా లక్ష్యం. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ విషయంలో కొంత విజయం సాధించినందుకు గర్విస్తున్నాం" అని ఆయన అన్నారు. ఈ కేంద్రం ప్రారంభం కావడం వల్ల స్థానిక రైతుల పంటలకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఇలాంటి కేంద్రాల సంఖ్యను మరింత పెంచడానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. "అన్నదాతలకు సేవ చేయడం మాకు గర్వకారణం అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ నాయకులు, సహకార సంఘం డైరెక్టర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి దర్శించుకున్న...ఎమ్మెల్యే డా మురళీ నాయక్




**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**

మహబూబబాద్ జిల్లా కేసముద్రం మండలంలో దుర్గమ్మ తల్లి పండుగ మహోత్సవంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళి నాయక్ కేసముద్రం మండలం కేంద్రంలో సప్పిడి గుట్ట తండా దుర్గమ్మ తల్లి పండుగ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళి నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ మాట్లాడుతూ.. అమ్మ వారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి మరియు గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా!! అల్లం రమ–నాగేశ్వర్ రావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ టీపీసీసీ సభ్యులు దస్రు నాయక్, మండల నాయకులు,డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## గ్రామపంచాయతీ నిర్మాణ పనులను పరిశీలించిన జైపూర్ఎంపీ ఓ



**జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 29:**

జైపూర్ మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాన్ని జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు మంగళవారం రోజున పరిశీలించారు, జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రికార్డ్స్ ను పరిశీలించడం జరిగిందని, గ్రామపంచాయతీ సందర్శనలో భాగంగా నర్సరీని సందర్శించడం జరిగిందని 100% మొక్కలు బతికే విధంగా చూడాలని, గ్రామంలో పరిశుద్ధ పనులను నిరంతరం పర్యవేక్షించాలని తాగునీటి సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని గ్రామపంచాయతీ కార్యదర్శి సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి, తిరుమల సిబ్బంది ఉన్నారు

## ఆదివాసి వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షుని ఎన్నిక:



**జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 29:**

అఖిలభారత ఆదివాసి వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షునిగా జైపూర్ మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన భీమిని సంజీవ్ నియమించినట్లు అఖిలభారత ఆదివాసి వికాస పరిషత్ జాతీయ అధ్యక్షుడు చందా లింగయ్య దొర తెలిపారు, ఆదివాసి వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన భీమిని సంజీవ్ మాట్లాడుతూ ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడనున్నట్లు, ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు

## వర్షాకాలాన్ని ముందస్తుగా ఎదుర్కొనే పనిలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాచరణ



- **కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అభినందన**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.29)**

జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా ఉంచేందుకు అధికారులు బకెట్ క్లీనింగ్ ద్వారా శుభ్రత పనులు చేపట్టారు. ఈ క్రమంలో కాలనీలను సందర్శించిన కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ,ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి మరియు అధికారులకు,సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను ముందుగానే అర్థం చేసుకుని చర్యలు తీసుకోవడం అభినందనీయం. ఇది ప్రజాసేవకు నిజమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సాయినాథ్ గౌడ్,వర్క్ ఇన్స్పెక్టర్ లింగస్వామి,ఇతర సిబ్బంది,కాలనీ ప్రజలు సతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పట్ల మధు

- **ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్రం 5వ మహసభలో ఎన్నుకున్నట్లు ప్రకటన**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**




మహబూబాబాద్ జిల్లా,ఖమ్మం నగరంలో ఈనెల 25 2 తేదీలలో జరిగిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలలో మహబూబాబాద్ జిల్లా, చిన్నగూడూరు మండలంలోని, గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన పట్ల మధును , ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రకటించారు.. ఈ సందర్భంగా పట్ల మధు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నందుకు గాను, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.. భవిష్యత్తులో మహబూబాబాద్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.. పట్ల మధు ఎన్నిక కావడం పట్ల, పలు సంఘాల రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు..

# రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది...

- **ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**
- **వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గాంధీపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ....రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. 'రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీ గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, డైరెక్టర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదిపరులు పాల్గొన్నారు

## వరంగల్ సభ విజయవంతం చేసిన కల్వకుర్తి నియోజకవర్గ టిఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదములు

- **తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పిటిసి దాప్య డాక్టర్ విజిత రెడ్డి**

**వెల్దండ,ఏప్రిల్, 30(జనసముద్రం న్యూస్)**



మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి దాప్యా డాక్టర్ విజితా రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్ సభకు తరలివచ్చిన కల్వకుర్తి నియోజకవర్గం ప్రతి కార్యకర్తకు నాయకుడికి హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేసుంతున్నానని తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పిటిసి అని అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని మరో మారు ప్రపంచానికి చాటి విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ వరంగల్ సభను విజయవంతమైందని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా సంతోషం వ్యక్తం చేశారు ఏ సభ అయినా విజయవంతం కావాలంటే కార్యకర్తలు నాయకుల శ్రమ పట్టుదల ప్రధానమని ఎండను సైతం లెక్కచేయకుండా వరంగల్ సభలో పాల్గొనేందుకు తరలివచ్చిన కల్వకుర్తి నియోజకవర్గం లోని కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలని ఆకాంక్షించారు

## మంచిర్యాల ఎమ్మెల్యే ని కలిసిన వినియోగదారుల ఫోరం నాయకులు:

**జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 29:**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కి రాల ప్రేమ్ సాగర్ రావు ను మంగళవారం రోజున వినియోగదారుల ఫోరం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ కార్యక్రమంలో వినియోగదారుల హక్కుల పోరం జిల్లా ప్రెసిడెంట్ బాది రాజశేఖర్, ఉపాధ్యక్షులు శివ, జనరల్ సెక్రెటరీ ఇందూరి రమేష్, ప్రణయ్ పాల్గొన్నారు



# స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలి



- **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 29**

మహబూబాబాద్ జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్, ద్వారా గ్రామీణ, విద్యా సంస్థలలో, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ద్వారా మంజూరైన పథకాలను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం స్వచ్ఛత సంరక్షణ పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించడం శ్రేష్ఠ భారత్ మిషన్ ద్వారా గ్రామీణ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రైతు వేదికలు, గ్రామ పంచాయతీ భవనాలలో, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో వారి సౌకర్యార్థం స్త్రీ, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు,రహిత గ్రామాలుగా వ్యర్థాల నిర్వహణ క్రమబద్ధీకరణ అంశాలు, సెగ్రిగేషన్చేయాలన్నారు,గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడం,డంపింగ్ యార్డ్ల నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్లు కమ్యూనిటీ మరుగుదొడ్లు, నిర్మించాలని, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు,జిల్లాకు కేటాయించిన స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఏ ఓ విజయనిర్మల, డిఇఓ రవీందర్ రెడ్డి, డిపిఓ హరిప్రసాద్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి, డి డి గ్రౌండ్ వాటర్ సురేష్, స్వచ్ఛభారత్ ఎస్బిఎంలు శ్రీమాన్, రవికుమార్, మిషన్ భగీరథ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు



- **బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.29)**

జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ఆదేశానుసారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్ని నియోజకవర్గాల్లో పార్టీ అన్ని ఏర్పాటు చేసి జనాన్ని తీసుకొచ్చి తీసుకురావడానికి సహకరించి,ఈ యొక్క వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు కేసిఆర్ సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకుపోవలి పార్టీ కార్యకర్తలు.వరంగల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రథోత్సవ సభను విజయవంతం చేసిన భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.

# రేపు పురస్కార అవార్డులు ,

- పలువురికి గుర్తింపు గౌరవం
- సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం,
- సామాజిక బాధ్యతను పెంపొందించడం ఇవ్వబడే గౌరవం పురస్కార్ అవార్డు





**ముక్కా వారి పల్లి , జనసముద్రం, న్యూస్ :ఏప్రిల్ 29**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నై హైదరాబాద్, జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో 01-05-2025 న ఎన్నో రకాల ప్రభుత్వ సంస్థలలోనూ ప్రైవేటు సంస్థలలోనూ ఎన్నో రకాల కళ ల లోను మంచి నైపుణ్యత చూపించిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి గుర్తింపుకు తగ్గ గౌరవం ఎలా ఉంటుంది అనే అంశంపై వారి గుర్తింపును ప్రపంచానికి తెలియజేయుటకు వారి కళ ల ను ప్రపంచం గుర్తించే విధంగా ప్రత్యేకమైన జాతీయ పురస్కార అవార్డు అందించి ప్రత్యేక సన్మానం ప్రత్యేక ప్రశంసా పత్రం ద్వారా వారి గుర్తింపును ప్రపంచం గుర్తించే విధంగా ప్రత్యేక కళ లు ఉన్న ప్రతి ఒక్కరికి జాతీయ పురస్కార అవార్డు అందుకోవడం గొప్ప అవకాశం గా వారికి ప్రత్యేక సమాజ గుర్తింపు ఉంటుందని జీవనజ్యోతి ఆనంద నిలయం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మరియు వ్యవస్థాపకులు, జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు, ఏ.పీ ,పిటిడి, డి ఇ ఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేక ప్రకటన పత్రికా రంగానికి తెలిపారు

గమనిక:-జాతీయ పురస్కార అవార్డు గ్రహీతలు అందరికీ మరియు వారి వెంట వచ్చిన వారందరికీ ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది

భోజనాల ఏర్పాటుకు సహకరించిన దాతలు రాజకీయాలకు అతీతంగా యువ సర్పంచ్ గా కొనసాగుతూ ప్రముఖుల తో పరిచయమున్న మిత్రుడు చైర్మన్ స్వామి వారితో కలిసి చదువుకున్న ఒకే రూమ్ మెంట్ ఇంటర్నేషనల్ గుర్తింపు ఉన్న ప్రముఖ పట్టణ నివాసులు కృష్ణ 200 మందికి మే డే అవార్డు పురస్కారాల లో పాల్గొనే వారందరికీ ప్రత్యేక భోజనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతి ఒక్కరూ భోజన సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బంది పడకుండా భోజనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఫుడ్ ఆర్గనైజింగ్ ఏజెన్సీ సిద్ధమ్మ తెలిపారు

పురస్కార అవార్డుల పురస్కారం అవార్డు గ్రహీతలు పాటించాల్సిన నియమాలు దివ్యాంగులకు జీవనజ్యోతి కార్యాలయము నుండి పురస్కార అవార్డుల ప్రాంగణం వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య తెలిపారు.

# కారంపూడి లో ఘనంగా జరిగిన శాసనసభ్యులు తనయుడు గౌతమ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, కారంపూడి:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడిపట్టణంలోటీడీపీనేతల ఆధ్వర్యం లో మాచర్లశాసనసభ్యులు జూలకంట బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ్ రెడ్డికి టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గౌతమ్ రెడ్డి కి టీడీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పట్టణంలో పలుచోట్ల కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గాన్ని శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు శ్రీకారం






చుట్టారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, మునుగోటి సత్యం, ఉన్నం లక్ష్మీనారాయణ , టీడీపీ టౌన్ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, బొల్లినేడికోటేశ్వరరావు,గోరంట్ల నాగేశ్వరావు, తుపాకుల. రత్తయ్య, పంగులూరి లక్ష్మయ్య, గాడిపత్రి పూర్ణయ్య, కర్ణం సైదారావు , బాణావత్ బాలు నాయక్, కాల్వ పేరయ్య , కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి మరియు కారంపూడి మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో ఆలస్యం.. అయోమయంతో రైతులు
## - వర్ష సూచనల తో ఆందోళనలో రైతులు

**జనసముద్రం న్యూస్, కోహెడ, ఏప్రిల్ 29: (కోహెడ ప్రసాదరావు)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో నత్తనడకన కొనసాగుతుండడంతో రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 12న మండలంలోని 15 గ్రామాల్లో ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలును అధికారులు ప్రారంభించారు.

మండలంలోనికోహెడ తంగళ్ళపల్లి శనిగరం కాచాపూర్ తీగలకుంటపల్లి వింజపల్లి పోరెడ్డిపల్లిబస్వాపూర్సముద్రాలశ్రీరాములప ల్లి పరివేద కూరెళ్ళ గుండారెడ్డిపల్లి వరి కోలు రామచంద్రాపూర్ తదితర గ్రామాల్లో ఐకెపి సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేపట్టారు. రైతులు ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల వద్ద ఉంచి తూకం కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొని ఉన్నది.



ఒకవైపు వర్ష సూచనలతో వాతావరణ సాయంత్రం కల్లా మారుతుండడంతో రైతులు భయంతో కల్లాల వద్దే ఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. కొన్ని సెంటర్లలో కొనుగోలు వేగవంతంగా ఉన్న చాలా కేంద్రాల్లో తూర్పార పట్టే యంత్రాలు అందుబాటులో లేక కొనుగోలులో ఆలస్యం జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందతన్నారు. మరోవైపు పలువురు రైతులు ఐకెపి సెంటర్ల ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకొని వర్షం వల్ల తమ ధాన్యం ఎక్కడ దెబ్బతింటొందనని భయంతో ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించి ఆడ్తిదారులు రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 54 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కనుగోలు చేశామని ఐకెపి ఏపీఎం తిరుపతి వెల్లడించారు.

మరో లక్ష క్వింటాళ్ల కొనుగోలు జరుగుతోందని భావిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని అన్నారు.

కొనుగోలులో జాప్యం జరుగుతున్న కేంద్రాలపై దృష్టి పెట్టి త్వరితగతన కొనుగోలు జరిగేలా చూస్తామని అన్నారు. వర్ష సూచనల దృష్ట్యా ధాన్యం కొనుగోలులో వేగవంతంచేయాలని రైతులు కోరుతున్నారు.

# పెడన నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కీ ..శే కాగిత వెంకట్రావు
## గారి వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ




**జనసముద్రం న్యూస్, పెడన నియోజకవర్గం కృష్ణాజిల్లా ఏప్రిల్ 29:**

పెడన మాజీ శాసన సభ్యులు , బీసీ నాయకులు,అనేక పదవులు అలంకరించి పెడనకు వన్నె తెచ్చిన మహనీయులు కీ ..శే కాగిత వెంకట్రావు గారి వర్ధంతిలి సందర్భంగా వారిని స్మరిస్తూ మేమున్నాం సేవా సంస్థ తరపున గుడివాడ రోడ్ చలివేంద్రం వద్ద సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి కృష్ణాజిల్లా బీసీ సంఘం అధ్యక్షులు కుక్కల సత్యన్నారాయణ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని నివాళులు అర్పించి అనంతరం మజ్జిగ పంపిణీ సేవలో భాగంగ మాట్లాడుతూ అందరినీ కలుపుకోపోయే తత్వం కాగిత వెంకట్రావు గారి సొంతం అని కొనియాడుతూ.... వారి భాటలో తనయుడు కొనసాగడం అరుదైన అంశం అని కాగిత కుటుంబానికి పెడన నియోజక వర్గ ప్రజల అండ మెండుగా ఉంటుదని ఉండాలని కోరుతూ... గత 5 సం.. రాలు నుండి మేమున్నాం సేవా సంస్థ విశేష సేవలు చేస్తూ... ప్రజల శ్రేయస్సు కోరుతూ అనేక కార్యక్రమాల్ని చేస్తున్నందుకు సంస్థ సభ్యులను కొనియాడుతూ వారికి అన్ని విధాలుగాసహాయసహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు కాగిత అభిమానులు వహబ్ ఖాన్,కమ్మగంటి బాబు, పట్టిసపు పవన్ కళ్యాణ్,నల్ల సాయిబాబు,కుర్మా శివా, బండారులంక ఉదయ్, అయ్యప్ప వీణం, పిచ్చుక విజయ్, నల్ల వినాయక రావు మరియు స్థానిక సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు .

# కారంపూడి టు దాచేపల్లి రహదారి కి మరమ్మతులు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, కారంపూడి:

చిరకాల సమస్యగా ఉన్న దాచేపల్లి టు కారంపూడి రహదారి కి కూటమి ప్రభుత్వం లో మోక్షం కలిగింది. గత ప్రభుత్వంలో లో ఈ రహదారి కి మోక్షం కలగలేదు. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించటం తో అధికారులు మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని ప్రజలు విన్నవించుకున్నారు. రోడ్డు పనులు జరుగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాధవరం అరుణాదేవి మృతి బాధాకరం:-
## గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,రమావత్ రవీంద్ర కుమార్



జనసముద్రం న్యూస్

ఏప్రిల్ 29: డిండి :

నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల పరిధిలోని కామేపల్లి గ్రామానికి చెందిన డిండి వ్యవసాయ మార్కెట్ పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు తల్లి మాధవరం అరుణాదేవి మృతి బాధాకరం అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు అన్నారు.మంగళవారం హైదరాబాదులోని హస్తినాపూర్ లో ఏర్పాటుచేసిన అరుణాదేవి దశదినకర్మ కార్యక్రమంలో వారు పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుణాదేవి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ డిండి మండలపార్టీ అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు,టీవీఎన్ రెడ్డి,వల్లపు రెడ్డి,రేటినేని ముత్యపు రావు,యసాని రాజవర్ధన్ రెడ్డి,డిండి పట్టణ పార్టీ అధ్యక్షుడు గిరమోని శ్రీను,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పున్న లింగమయ్య,డిండి వ్యవసాయ మార్కెట్ సీఈవో వంగాల బాలెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లి లలిత చిత్రపటానికి ఘనంగా నివాళులు





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

బెల్లీ లలిత జయంతి కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం రైతు బజార్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద కుటుంబ సభ్యుడు బెల్లి శేఖర్ ఆధ్వర్యంలో బెల్లి లలిత చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జిల్లా ముద్దుబిడ్డ తన పాటలతో తన గానంతో ప్రజలను ఉద్యమాల వైపు అడుగులు వేసిన ఆ గాన కోకిల అక్క బెల్లి లలిత అక్క గారికి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కారం కొండ వెంకటేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు బిస్కుంట్ల సత్యనారాయణ టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర శివకుమార్, పులిగిల్ల బాలయ్య, మాజీ మున్సిపల్ కోషన్స్ సభ్యులు ముత్తు , మరికొక్కుల శ్రీనివాస్, బెల్లీ లలిత అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో భారీ ప్రమాదం





**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.29)జనసముద్రం న్యూస్**

మోటకొండూరు మండలం కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలోని నెం:18 ఈ బ్లాక్ లో భారీ ప్రమాదం జరిగింది.బ్లాక్ లో మొత్తం ఆరుగురు పని చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులు పులిగిల్ల గ్రామం లింగస్వామి,చాడ గ్రామం శ్రీకాంత్,ఆలేరుకు చెందిన శ్రీకాంత్,మహేష్ లకు తీవ్ర గాయాలయ్యాయి.

ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించారు.

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరుకు చెందిన క్షతగాత్రుడు మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో జరిగిందన్నారు.బ్లాక్ లో అప్పుడు 6-7 మంది ఉన్నట్లు చెప్పారు.ఒక్కసారిగా భారీ శబ్దం వచ్చి పక్క బ్లాక్ లో ఉన్న వారిపై కూడా పిచ్చులు పడడంతో కొద్దిగా గాయాలయ్యాయని వివరించాడు.

# మంకీ ఫస్ట్ కుంగ్ ఫూ స్పోర్ట్స్ అకాడమీలో బ్లాక్ బెల్ట్ అందుకున్న జన్నారం మండలవాసి దువ్వాక నరసయ్య




**ఖానాపూర్ నియోజకవర్గం, (జన సముద్రం న్యూస్) ఏప్రిల్ 29**

ఈనెల 26 27 హైదరాబాద్ నాగోల్ లో మంకీ ఫస్ట్ కుంగ్ ఫూ స్పోర్ట్స్ అకాడమీ ఇండియా గ్రాండ్ మాస్టర్ సిహెచ్ మధునయ్య ఆధ్వర్యంలో బ్లాక్ బెల్ట్ టెస్ట్ జరిగాయి. ఈ బ్లాక్ బెల్ట్ టెస్టుకు మహారాష్ట్ర ఒరిస్సా తెలంగాణ రాష్ట్రాల నుండి 30 మంది పాల్గొన్నారు జన్నారం మండలం పోనకల్ గ్రామానికి చెందిన దుబ్బాక నరసయ్య స్పోరింగ్ కటాస్ లో ప్రతిభ కనబరిచి సిహెచ్ మధునయ్య చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ థర్డ్ డాన్ స్వీకరించడం జరిగిందన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 29 మెదక్ జిల్లా**

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్ కు తరలించాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి ఆదేశించారు

మంగళవారం చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట శాలిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం శాలిపేటలో వాయుపుత్ర రైస్ మిల్లును పరిశీలించారు ఆమె వెంట తాసిల్దార్ మన్నన్ తదితరులు పాల్గొన్నారు

# కుట్టుమిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి : ఎమ్మెల్యే




**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 29, కారంపూడి:**

మహిళలకు స్వయం ఉపాధి పెంపొందించేందుకే కుట్టు మిషన్ శిక్షణా తరగతులు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కారంపూడి పట్టణంలోని సచివాలయం - 2 లో మంగళవారం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి కోసం.. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టనుందని తెలిపారు. మహిళలు స్వయంగా తమ జీవనోపాధి పెంపొందించేందుకే... కుట్టు మిషన్ల శిక్షణ తరగతులనుకూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే అన్నారు.

మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.

# రాప్తాడు నూతన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా గంగలకుంట కృష్ణ నియామకం



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29 ( రాప్తాడు)**

అనంతపురం జిల్లా రాప్తాడు పట్టణం కు నూతన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కృష్ణ ఎన్నికయిందున రాప్తాడునియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యేపరిటాలసునీత కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గంగలకుంట కృష్ణ మాట్లాడుతూ నాకంటూ తెలుగుదేశం పార్టీ లో ఒక స్థానం కల్పించి నందుకు పార్టీకి రుణపడి ఉంటానని, అంతేకాకుండ పార్టీ కోసం కష్టపడినా వారికీ, నాయకులకు,కార్యకర్తలకున్యాయం చేస్తానని మాటానిచ్చారు.

# కాంగ్రెస్ అగ్ర నేతరాహుల్ గాంధీ ప్రారంభించిన విశాకా ఇండస్ట్రీస్ యొక్క ఆటమ్ సోలార్ రూఫ్ - ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు మరియు ఆటమ్ ఈ-బైక్ ప్రారంభం








**జనసముద్రం న్యూస్ జైపూర్ఏప్రిల్ 29:**
పునరుత్పాదక ఇంధన రంగాన్ని పురోగమింపజేసే దిశగా, శ్రీ రాహుల్ గాంధీ నేడు రాయ్‌బరేలీలో విశాకా ఇండస్ట్రీస్ రూపొందించిన ఆటమ్ సోలార్ రూఫ్ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని మరియు గ్రీన్ మోబిలిటీ పరిష్కారాలను వేగవంతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు.

ఈ ప్రారంభ వేడుకలో, ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు మరియు ఆటమ్ ఈ-బైక్లను కూడా ప్రారంభించారు. ఈ పరిష్కారాలు విశాకా ఇండస్ట్రీస్ యొక్క పర్యావరణ అనుకూలమైన, ఆవిష్కరణాత్మక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి.

**ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు:**

- డా. వివేక్ చెన్నూర్ , ఎమ్మెల్యే
- శ్రీమతి సరోజ గడ్డం , కారెస్పాండెంట్, డా. బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థలు
- శ్రీ వంశీ గడ్డం , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మరియు విశాకా ఇండస్ట్రీస్ డైరెక్టర్

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, పునరుత్పాదక ఇంధన వనరులు భవిష్యత్తు తరాల కోసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భారత్ ను గ్రీన్ ఎనర్జీ మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఆటమ్ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రశంసించారు.

ఆటమ్ సోలార్ రూఫ్ ప్రత్యేకత ఏమిటంటే ం ఇది ఒకే సారి నాణ్యమైన రూఫింగ్ మెటీరియల్‌తో పాటు సౌరశక్తిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు వీటి ఆధారంగా స్వయం సమృద్ధి సాధించగలిగే పునరుత్పాదక విద్యుత్తును వినియోగదారులకు అందిస్తాయి, దీనివల్ల విద్యుత్తు పై ఆధారపడకుండా, స్వచ్ఛమైన శక్తిని అందించవచ్చు.

విశాకా ఇండస్ట్రీస్ తన ఆటమ్ శ్రేణి ఉత్పత్తుల ద్వారా పర్యావరణానికి మిత్రమైన పరిష్కారాలను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉంది.

**విశాకా ఇండస్ట్రీస్ గురించి**

విశాకా ఇండస్ట్రీస్ భారతదేశంలో అగ్రగామి నిర్మాణ ఉత్పత్తుల సంస్థగా పేరు గడించింది. నూతన ఆవిష్కరణలు, నాణ్యతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణను సంస్థ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. ఆటమ్ విభాగం ద్వారా సంస్థ సౌర శక్తి మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాలలో ప్రాధాన్యత కలిగిన పరిష్కారాలను అందిస్తోంది.

# పెద్దల జ్ఞాపకాలు సమాధుల రూపంలో జ్ఞాపకార్థములు. రచయిత కవి.మావిడి విజయ్

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 29**

గడిచిన కాలంలో . అభినవ సృజనాత్మక కవి. సామాజికవిశ్లేషకులుపర్యావరణవేత్త.మానవతావాది. సామాజిక సాంఘి కోద్యమ పౌరుడు. మామిడి విజయ్ 6302306731.

భూదేవతకు ఉన్నంత ఓర్పుతో నవమాసాలు కని పెంచి విద్యాబుద్ధులు నేర్పిన తల్లిదండ్రులు తల్లి బాధ్యతగా గృహిని వైద్యురాలుగా శరీరధారుధ్యాన్ని మేధస్సును పెంచిన. తీవ్రమైన వేదనలో రక్తం వేడి చేసి చెమట చుక్కలను చల్లి ఆహారాన్ని సంపాదించి పెట్టిన నాన్న.

ఎందుకో గుర్తొస్తున్నారు. కానీ ఫోటోల రూపంలో




వీడియోల రూపంలో చూద్దామని అనుకున్న. సాధ్యం అవడం లేదు కారణం. వారి పార్థివ దేహములు కుటుంబ ఎదుగుదల కోసం రక్త మాంసములు ఎముకలను ఆరు కాలం శ్రమించి 80 దశాబ్దములు. కొడుకులకు బిడ్డలకు మనవాళ్లకు మనుమరానులకు బంధువులకు ఊరుకు మంచి పేరు కోసం సేవ చేసి. రాత్రింబవళ్లు కష్టపడి అడవికి పోయి గడ్డి తెచ్చి కట్టెలు తెచ్చి ఇండ్లు నిర్మించి జోల పాటలు పాడి గోరుముద్దలు తినిపించి కుటుంబాన్ని ఐదు తరాల వరకు తీసుకొచ్చారు. ఎందుకో సమాధులు బీటలు పారాయి. మనుమడు మనమరానుల చేతులలో కొడుకులు కోడళ్ళ చేతులలో చరవాణిలో అద్భుత నృత్యములు అధునాతన యుగం ఆడంబరతలు చూస్తున్నారు. రెండవ భాగం వచ్చేవారం

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి
## కళ్యాణ లక్ష్మితో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండలం మధురానగర్ లో వివిధ గ్రామాలకు చెందిన 131 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 31 లక్షల 15 వేల 196 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం, వారు మాట్లాడుతూ.. మహిళల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోంది. మహాలక్ష్మి పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించింది. గృహజ్యోతి పథకంతో ఉచిత విద్యుత్తును, 500 రూపాయలకే సిలిండర్ను అందజేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో అర్హులైన వారికి సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తుంది. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిని



సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న, సత్తు కనుకయ్య, వేముల అంజి, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రాము తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతి రాజ్ శాఖకు సంబంధం లేని ఫిర్యాదును స్వీకరించిన డిఎల్ పిఓ వి.వేణుగోపాల్ పై కలెక్టర్ కు ఫిర్యాదు
## ఏ ఫిర్యాదు ఇచ్చిన స్వీకరిస్తాం డిఎల్ పిఓ ను సమర్థించిన డిపిఓ వీర బుచ్చయ్య

**జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 29**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హా.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ , ప్రెస్ రిపోర్టర్ బొబ్బిలి సత్యనారాయణ తాను ప్రజా ప్రయోజనార్థం ఆర్టిఐ లు ఫిర్యాదులు చేస్తాడనే విషయం అందరికి తెలిసిందే పరిమితికి మించి స్కూల్ పిల్లలను ప్రయాణికులు రవాణా చేస్తున్నాడని రాఘవపూర్ కు చెందిన కూడా కొడపత్రి శ్రీనివాస్ పై తేదీ : 25 నవంబర్ 2024 రోజున ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన జిల్లా రవాణా శాఖ అధికారులు కొడపత్రి శ్రీనివాస్ ఆటోని సీజ్ ఆటోపై 12150 / అపరాధ రుసుము వసూలు చట్టవిరుద్ధంగా ఆటోలో బిగించిన సీట్లను తొలగించారు. ఈ సంఘటనపై కక్షతో కొడపత్రి శ్రీనివాస అతను గ్రామంలోని కొందరినీ తన వెంట తీసుకువెళ్లి తేదీ 6 ఫిబ్రవరి 2025 రోజున రాఘవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి విచారణ నిమిత్తం వచ్చిన డిఎల్ పిఓ వి.వేణుగోపాల్ కి బొబ్బిలి సత్యనారాయణ ఆర్టిఐ లు ఫిర్యాదులు చేస్తూ ఉన్నాడని పలు ఆరోపణలు చేస్తూ కొడపత్రి శ్రీనివాస్ తన వెంట కొందరు



తీసుకువచ్చి ఫిర్యాదును ఇచ్చారు. కానీ పంచాయతీ రాజ్ శాఖకు సంబంధం లేకుండా ఉన్న ఫిర్యాదును వేణుగోపాల్ తీసుకున్నారు. అంతేకాకుండా డిపిఓ కు నోట్ పెట్టానని బొబ్బిలి సత్యనారాయణ పై విచారణ చేస్తానని ఆ విషయాన్ని బొబ్బిలి సత్యనారాయణ న్యూస్ కవరేజ్ కోసం ప్రజావాణి వచ్చిన సందర్భంలో స్వయంగా డిఎల్ పిఓ వి. వేణుగోపాల్ చెప్పారు. ఈ ఫిర్యాదు పై స్పందించిన బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై వచ్చిన ఫిర్యాదు పై ఒక ఆర్టిఐ దరఖాస్తును తేదీ 24 మార్చి 2025 రోజున చేశారు. ఈ ఆర్ టి ఐ దరఖాస్తు పై కోరిన సమాచారం ఫిర్యాదును మాత్రమే ఇచ్చారు. డిఎల్ పిఓ నోట్ ను ఇవ్వలేదని డిపిఓ వీర బుచ్చయ్య ను బొబ్బిలి సత్యనారాయణ సంప్రదించగా ఆ విచారణ కాపీ ఇవ్వడం కుదరదని ప్రజలు ఏ ఫిర్యాదు ఇచ్చిన మేము తీసుకుంటాం మా డిఎల్ పిఓ తీసుకుంటారని శాఖతో సంబంధం లేకుండా తీసుకుంటామనే విషయాన్ని ప్రత్యక్షంగా తెలియజేశారు. అలా ఎలా తీసుకుంటారు పంచాయతీరాజ్ శాఖకు సంబంధం లేకుండా ఏ ఫిర్యాదును ఎలా తీసుకుంటారు అని బొబ్బిలి సత్యనారాయణ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోడిపిఓవీర బుచ్చయ్య తో మాట్లాడగా మేము తీసుకుంటాం శాఖ తో సంబంధం లేకుండా ప్రజలు ఏ ఫిర్యాదు ఇచ్చిన తీసుకుంటామని వీరబుచ్చయ్య చెప్పారు. ఈ విషయంపై బొబ్బిలి సత్యనారాయణ తేదీ: 21 ఏప్రిల్ 20 25 రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ప్రత్యక్షంగా కలిసి పంచాయతీరాజ్ శాఖకు సంబంధంలేని ఫిర్యాదును స్వీకరించిన డిఎల్పిఓ వి.వేణుగోపాల్ పై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదును ఇచ్చారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో సిబ్బందికి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిఆర్డిఓ నాగిరెడ్డి వినతి పత్రం

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
యాదాద్రి భువనగిరి జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి గత మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా క్లస్టర్ ఇంజనీర్ ల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాషామోని రాజశేఖర్ మాట్లాడుతూ ఉపాధి హామీ లోపనిచేస్తున్నటువంటి అన్ని స్థాయిల ఉద్యోగులకు గత మూడు నెలల నుండి జీతాలు లేక దుర్భర జీవితం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి అన్ని స్థాయిల ఉద్యోగులకు పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు మరియు ఉపాధి హామీలో పని చేస్తున్న సిబ్బంది యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జెఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఓల



సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి ప్రధాన కార్యదర్శి పరశురాములు మరియు టెక్నికల్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షులు రమేష్ టెక్నికల్ అసిస్టెంట్ల ప్రధాన కార్యదర్శి కే నాగరాజు మరియు వెంకటేష్ శ్రీనివాస్ ఇనాయితలి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బైపాస్ రోడ్డు లో గల దీప్తి హెూటల్ లో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ క్రియశీల సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య .భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సమేల్ తదితరులు పాల్గొన్నారు..

# బండిమల్లయ్య కుటుంబానికి అండగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన బండి మల్లయ్య గారి 40గొర్రెలు పిడుగుపాటుకు గురై మృతిచెందాగా మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం గారులి రేణికుంట గ్రామానికి వెళ్లి బండి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.

ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఎల్లపుడు ఎక్కడ ఎవ్వరికీ ఆపద వచ్చిన అండగా ఉంటుందన్నారు. వృత్తి తో పాటు విద్యలో కూడా కురుమ కులస్థులు ముందుఉండాలన్నరు.

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు
## మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభక్క

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
ధార్మిక కార్యక్రమాలకు సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం దాతల యొక్క ముఖ్య ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తుల సంరక్షించేందుకే సవరణ బిల్లు 2025 ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభక్క గాలన్న పేర్కొన్నారు ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన సంస్థగా ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డు ఆధీనంలో మన దేశంలోని రాష్ట్ర రాజధానులు పట్టణాలతో సహా మెట్రో నగరాలతో సహా సుమారుగా 39 లక్షల ఎకరాల భూమి ఉంటే కనీసం ఒక్కో ఎకరానికి 500 రూపాయల ఆదాయం కూడా సమకూరడం లేదు వాక్ఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఆదాయం కేవలం వక్ఫ్ బోర్డు మెంబర్స్ ఆధీనంలో ఉండడం గమనర్హం హిందూ దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయం ఏవిధంగా అయితే దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందో అదే విధంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల వివరణ ఆదాయం కేవలం సంక్షేమ కార్యక్రమాలకు అనగా విద్య వైద్యం స్త్రీ శిశు సంక్షేమం కార్యక్రమాలకు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకురావడం జరిగింది సవరణ బిల్లును సమర్థిస్తూ దేశంలోని ముస్లిం



మత పెద్దలు సైతం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిని కలిసి అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు ఈ సవరణ బిల్లు ముఖ్య ఉద్దేశం దేశంలోని పేద మైనార్టీ ప్రజల అభివృద్ధి కొరకే తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు భారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల ఇంచార్జ్ ముత్యాల జగన్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఎంపిటిసి తోట కోటేష్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, రవి, సంపత్ ముని అంజయ్య, శేఖర్, చిరంజీవి, వెంకటేష్ మొగిలి శంకర్ మహేష్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136